జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 168 | శుక్రవారం 14 నవంబర్- 2025 | పేజీలు : 4 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.




## రీన్యూ పవర్...

అమరావతి, సందేశం టైమ్స్: రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతుందని... 9 గంటలకు ప్రకటన అంటూ విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఈరోజు (గురువారం) ఉదయం ఎక్స్ వేదికగా సంచలన ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. అనుకున్న విధంగా సరిగ్గా 9 గంటలకు రాబోయే భారీ పెట్టుబడి ఏంటో రివీల్ చేశారు. ఏపీలో రీన్యూ పవర్ రూ.82 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైనట్లు ప్రకటించారు. ఐదేళ్ల తర్వాత మళ్లీ రాష్ట్రంలో రీన్యూ పవర్ పెట్టుబడులు పెడుతోందన్నారు. పునరుత్పత్తి శక్తి రంగంలో భారీ ప్రాజెక్టులను రీన్యూ పవర్ నెలకొల్పనున్నట్లు మంత్రి వెల్లడించారు.

లోకేష్ ట్వీట్...

'రీన్యూ పవర్ ?82,000 కోట్ల భారీ పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్‌లోకి తిరిగి అడుగుపెడుతోంది. 5 సంవత్సరాల తర్వాత మళ్లీ ఆంధ్రప్రదేశ్‌లో అడుగు పెడుతున్న రీన్యూ పవర్ పునరుత్పత్తి శక్తి రంగంలో భారీ ప్రాజెక్టులు నెలకొల్పనుంది. సోలార్ ఇంగాట్ వాఫర్ తయారీ, గ్రీన్ హైడ్రోజన్ గ్రీన్ మాలిక్యూల్స్ ఉత్పత్తి రంగాల్లో పూర్తి స్థాయి పెట్టుబడులు పెడుతుండటం గర్వంగా ఉంది' అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.

# పెట్టుబడుల జాతర

## రాష్ట్రం నుంచి వెళ్లిన పరిశ్రమలు వెనక్కి..

### భాగస్వామ్య సదస్సు కంటే ముందే పెద్ద మొత్తంలో ఎంవోయులు కుదుర్చుకున్న ఏపీ

**గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత**

**మంత్రి లోకేశ్ ప్రకటించినట్లు ఇంధన రంగంలో రెన్యూ పవర్ సంస్థ భారీ పెట్టుబడి**



విశాఖపట్నం,సందేశం టైమ్స్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెన్యూ పవర్ సంస్థతో రూ. 82 వేల కోట్ల మేర ఒప్పం దాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ అవగాహన ఒప్పందాలు జరిగాయి. ఒప్పందంలో భాగంగా ఈడీబీతో రూ. 60 వేల కోట్ల విలువైన నాలుగు ఎంవోయూలను రెన్యూ పవర్ సంస్థ కుదుర్చుకుంది. అదే సమయంలో ఏపీలో రూ. 22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు గతంలోనే రెన్యూ పవర్ సంస్థ ముందుకు వచ్చింది. దీంతో మొత్తం ఒప్పందాల విలువ రూ. 82 వేల కోట్లకు చేరుకుంది. ఏపీలో పునరుత్పాదక శక్తి, సోలార్ తయారీ, బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ హైడ్రో, గ్రీన్ అమ్మోనియా రంగాల్లో రెన్యూ పవర్ సంస్థ పెట్టుబడులు పెట్టనుంది. ఒప్పందంలో భాగంగా 6 గిగావాట్ల పీవీ ఇంగోట్-వేఫర్ ప్లాంట్, 2 గిగావాట్ల పంప్డ్ హైడ్రో ప్రాజెక్ట్, 300 కేటీపీఏ గ్రీన్ అమ్మోనియా సౌకర్యం, విండ్, సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ వంటి వాటిల్లో 5 గిగావాట్ల హైబ్రిడ్ ప్రాజెక్టులను రెన్యూ పవర్ సంస్థ ఏర్పాటు చేయనుంది.తాజా ఎంఓ యూల ద్వారా 10 వేలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

2 లో

### చంద్రబాబు ఇంకా

## నా ఆశీస్సులు తీసుకోలేదు: కేఏ పాల్



*మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై కేఏ పాల్ తీవ్ర ఆగ్రహం ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ హైకోర్టులో పిల్ వేశానన్న పాల్ ఇది పీపీపీ కాదు, బిలియనీర్ల ప్రోగ్రామ్ (పీపీబీ) అంటూ విమర్శ*

2 లో

### ఏనుగుల సంచారం..

## అధికారులకు డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు

అమరావతి,సందేశం టైమ్స్: ఏనుగుల సంచారంపై ఉప ముఖ్య మంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అటవీ ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాలలోకి ఏనుగులు ప్రవేశించే పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నప్పుడు ముందస్తు హెచ్చరికలు చేయాలన్నారు.



2 లో

## 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం: మంత్రి డోలా

విశాఖపట్నం,సందేశం టైమ్స్: విశాఖ సీఐఐ సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. గురువారం మాట్లాడుతూ.. గత 5 ఏళ్ళ వైసీపీ అరాచక పాలనతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు.



మిగతా 2లో...

# ముఖ్యమంత్రి చంద్రబాబుతో తైవాన్ బృందం భేటీ



విశాఖ,సందేశం టైమ్స్: తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలకు అత్యంత అనుకూల రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని తైవాన్ ప్రతినిధి బృందానికి సిఎం తెలిపారు. పెట్టుబడుల సదస్సులో భాగంగా


మిగతా 2లో...

### రాజధానిలో భారీగా

## భూ కేటాయింపులు

**కొత్తగా 11 సంస్థలకు 49.50 ఎకరాలు ఎనిమిది ప్రభుత్వ సంస్థలకు 12.66 ఎకరాలు**

2 లో





## వివేకా హత్య కేసులో కీలక పరిణామం..

### సునీత పిటీషన్‌పై విచారణ

అమరావతి,సందేశం టైమ్స్: మాజీ మంత్రి వివేకానందారెడ్డి హత్య కేసు విచారణ సీబీఐ కోర్టులో జరిగింది. ఈ కేసులో లోతైన దర్యాప్తు కోరుతూ వివేకా కుమార్తె సునీత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సీబీఐ కోర్టులో వాదనలు జరిగాయి. సునీత తరపు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూథ్రా, వివేకా హత్య కేసులో కుట్ర కోణం ఉందని, సీబీఐ పూర్తిస్థాయి దర్యాప్తు జరపలేదని, కేసులో లోతైన దర్యాప్తు అవసరమని కోర్టుకు వివరించారు. అసలు దోషులు తప్పించుకునే అవకాశం ఉందని, సప్లిమెంటరీ చార్జిషీటు దాఖలు చేసేలా సీబీఐకి ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

### అది మా చట్టబద్ధమైన భూమి:

## పవన్‌పై మిథున్ రెడ్డి ఫైర్



*పెద్దిరెడ్డి భూకబ్జాలపై పవన్ కల్యాణ్ ఏరియల్ సర్వే విచారణ జరపాలని సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి పవన్ ఆరోపణలపై స్పందించిన ఎంపీ మిథున్ రెడ్డిచేసిన ఆరోపణలు నిరూపించాలని డిమాండ్ ఆ భూమి 2000లోనే చట్టబద్ధంగా కొన్నామన్న మిథున్ రెడ్డి*

2 లో

## విశాఖపట్నంలో ఐటీ కంపెనీల పండుగ!

**ఒకేరోజు 5 కంపెనీలకు లోకేశ్ భూమిపూజ**



# బీసీ జేఏసీ, సంగారెడ్డి జిల్లా కమిటీ

# 42% రిజర్వేషన్ల కోసం ధర్మ పోరాట దీక్ష

**రాష్ట్ర ప్రభుత్వం క్వాంటిఫ యేబుల్ డేటాను న్యాయ స్థానాలకు సమర్పించాలి**

**కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ ల పరిమితిని 50% తొలగించేలాగా చట్ట సవరణ చేయాలి.**






సందేశం టైమ్స్:నారాయణఖేడ్ ఇంచార్జి నవంబర్ 13: తెలంగాణ రాష్ట్రంలో అన్ని స్థాయిల్లో వెనుకబడిన తరగతులకు 42% రాజకీయ, విద్యా మరియు ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, బీసీ జేఏసీ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు. ఇది సామాజిక న్యాయం కోసం చేస్తున్న ఆత్మ గౌరవ పోరాటం అని జిల్లా చైర్మన్ ప్రభుగౌడ్ అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా 50 శాతానికి పైగా ఉన్నప్పటికీ, వారికి రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన వాటా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న రిజర్వేషన్లు కోర్టు తీర్పుల కారణంగా తగ్గిపోవడం బీసీల రాజకీయ భవిష్యత్తుకు తీరని నష్టం అన్నారు.

ముఖ్య సలహా దారు వై. అశోక్ కుమార్ మాట్లాడుతూ

రిజర్వేషన్ల అమలుకు అడ్డంకిగా ఉన్న సుప్రీంకోర్టు విధించిన 50% పరిమితి మరియు ట్రిపుల్ టెస్ట్ నిబంధనలను అధిగమించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బీసీ రిజర్వేషన్ల అమలు కోసం న్యాయస్థానాలకు సమర్పించడానికి అవసరమైన 'క్వాంటిఫైయబుల్ డేటా' (బీసీల వెనుకబాటుతనంపై గణాంకాలు) ను బీసీ కమిషన్ ద్వారా యుద్ధ ప్రాతిపదికన సేకరించి, 42% రిజర్వేషన్లను సమర్థించేలా పటిష్టమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. దేశవ్యాప్తంగా బీసీలకు న్యాయం జరగాలంటే, 50% రిజర్వేషన్ల పరిమితిని సడలించేలా లేదా తొలగించేలా కేంద్ర ప్రభుత్వం తక్షణమే రాజ్యాంగ సవరణ తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.

ధర్మ పోరాట దీక్ష ద్వారా బీసీల చిరకాల ఆశయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేస్తామని, రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని బి సి జె ఏ సి సభ్యులు స్పష్టం చేశారు. ఈ పోరాటంలో బి సి జె ఏ సి జిల్లా కమిటీ సభ్యులు

బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా నిరోధానికి నాకాబందీ

**ప్రజల శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా కఠిన చర్యలు -**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్**





సందేశం టైమ్స్, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి : నవంబర్ 13: జిల్లాలో నిషేధిత, ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే వస్తువుల అక్రమ రవాణా జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో జిల్లా పోలీసు, సాయుధ పోలీసు విభాగాల సమన్వయంతో గురువారం రాత్రి విస్తృత నాకాబందీ కార్యక్రమం నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ**

"జిల్లా ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు కలిగి ఉండటంతో గంజాయి, గుట్కా, అక్రమ మద్యం, ఇతర మాదక ద్రవ్యాలు, పిడిఎస్ రైస్ వంటి వస్తువుల అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే ఎలాంటి చర్యలను సహించం," అన్నారు.

**అలాగే ఆయన తెలిపారు**

"ప్రజల శాంతి, భద్రత పరిరక్షణలో భాగంగా ప్రతి రోజు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నాం. అంతర్ రాష్ట్ర నేరస్తులు, పేలుడు స్వభావం గల పదార్థాలు జిల్లాలోకి రాకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నాం," అని పేర్కొన్నారు. ఈ క్రమంలో తేది : 12.11.2025 రాత్రి 9 గంటల నుండి తెల్లవారుజామున 1.30 గంటల వరకు చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి%-%65పై నాకాబందీ చేపట్టారు. సుమారు 80 మంది పోలీసు సిబ్బంది వివిధ బృందాలుగా విభజించి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీలలో మొత్తం 850 వాహనాలు పరిశీలించగా, ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం చేశారు. అదనంగా, మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మందిపై డీడీ కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ గారు వివరించారు. ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ గారి పర్యవేక్షణలో అదనపు ఎస్పీ రఘునందన్ రావు, జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, జహీరాబాద్ పట్టణ ఇన్‌స్పెక్టర్ శివలింగం, బొల్లారం ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, సదాశివపేట ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, నారాయణఖేడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సాయుధ విభాగం సిబ్బందితో పాటు వివిధ సబ్‌డివిజన్‌లకు చెందిన ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులు వేతనాల పట్ల

# ఇష్టానుసారంగా వ్యవహరించిన కార్యదర్శి

- వేతనంలో కోత విధిస్తున్న గొర్రెకల్ పంచాయతీ సెక్రెటరీ ని సస్పెండ్ చేయాలి
- సొమ్ము పేదప్రజలది సోకు మాత్రం పంచాయతీ కార్యదర్శిది
- పేదల కష్టాన్ని సొమ్ము చేసుకున్న పంచాయతీ కార్యదర్శి
- తక్షణమే పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- సిఐటియు ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి విద్యాసాగర్







సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 13నవంబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ గొర్రెకల్ గ్రామ పంచాయతీ కార్మికుల వేతనంలో కోత విధిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శులపై మరియు వేతనం అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్న పంచాయతీ కార్యదర్శులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆందోళన డివిజన్ కార్యదర్శి డివిద్య సాగర్ అన్నారు ఈ సందర్భంగా వట్టిపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఈ సందర్భంగా వట్టిపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం పత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం తొమ్మిది వేల ఐదు వందలు చెల్లించిన కార్యదర్శులు మాత్రం 8000 మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకునే పరిస్థితి ఏర్పడ్డది గొర్రెకల్ గ్రామంలో ప్రతినెల కార్మికుల వేతనంలో కోత విధిస్తూ దోపిడికి పాల్పడుతున్న కార్యదర్శులు వెంటనే సస్పెండ్ చేయాలని కార్మికుల సమస్యలు పరిష్కరించి, ఇన్సూరెన్స్, బీమా సౌకర్యం కల్పించాలి ప్రతినెల సబ్బులు సరుపులు నూనె బెల్లం ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారు తక్షణమే ప్రతినెల చెల్లించి సానిటరీ సంబంధించిన వస్తువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు అనేక గ్రామాల్లో పేర్లు ఆన్లైన్లో ఎక్కకుండానే పని చేపిస్తూ కాలం వెలదీస్తున్నారు దోపిడీ చేస్తున్న అధికారపై చర్యలు తీసుకొని కార్మిక సమస్యలు పరిష్కరించాలని తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల నాయకులు మహేష్ భీమయ్య యాదగిరి నరేష్ లక్ష్మణ్ కాజా బాలమణి స్వప్న తదితరులు పాల్గొన్నారు

# వధూవరులను ఆశీర్వదించిన

# సుహాసిని రెడ్డి, మదన్ రెడ్డిలు




సందేశం టైమ్స్: సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి :నవంబర్ 13: కౌడిపల్లి మండలం రాయిలాపూర్ నర్సింగరావు ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ విందుకు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రెడ్డి, కాంగ్రెస్ నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డిలు హాజరయ్యారు. అనంతరం ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న తంతుల లక్ష్మీ శేఖర్ ముదిరాజులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దొంతుల దుర్గయ్య, దొంతుల రాజు, మన్నె సురేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాషా, మాజీ సర్పంచ్ శేఖర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

# బాలల దినోత్సవం నాడు పరీక్షలా?!



ఏలూరు అర్బన్,నవంబరు13 సందేశం టైమ్స్: బాలల దినోత్సవాన్ని పిల్లలకు దూరం చేసేలా ఈనెల 14న సమ్మేటివ్ అసెస్‌మెంట్ (ఎస్ఏ-1) పరీక్షలను నిర్వహించడానికి విద్యాశాఖ తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. ఈనెల 10న ప్రారంభమైన సమ్మేటివ్ పరీక్షలు ఏకబికిన 19వ తేదీ వరకు రెండుపూటలా జరిగేలా ఇప్పటికే టైంటేబుల్ అమలవుతోంది. ఈ వ్యవధిలోనే బాలల దినోత్సవం వచ్చింది. సాధారణంగా చిల్డ్రన్స్ డే వేడుకలను అధికారికంగా ప్రభుత్వమే నిర్వహిం చడం ఆనవాయితీగా వస్తోంది. ఆ మేరకు ఈఏడాది బాలల దినోత్సవానికి మరొక్క రోజు మాత్రమే గడువు ఉండగా, ఆ రోజున పిల్లలకు నిర్వహిం చాల్సిన వినోద కార్యక్రమాలు, పోటీలపై విద్యాశాఖనుంచి రాత్రివరకు ఎటువంటి షెడ్యూలు విడుదలకాలేదు. ఇదే విషయాన్ని డీఈవో వెంకటలక్ష్మమ్మ కూడా ధ్రువీకరించారు. టైంటేబుల్ ప్రకారమే సమ్మేటివ్ పరీక్షలు జరుగుతాయని స్పష్టతనిచ్చారు. బాలల దినోత్సవం కార్యక్రమాలపై ఉన్నతాధికారులతో మాట్లాడతానన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 14న బాలల దినోత్సవాన్ని నిర్వహించాలా, వద్దా అనే దానిపై డైలమా నెలకొంది. వాస్తవానికి ఆ రోజున అన్ని పాఠశాలల్లో బాలబాలికలంతా ఉత్సాహంగా గడిపేందుకు వీలుగా టీచర్లు, హెచ్ఎంలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. దీనికిభిన్నంగా ప్రస్తుతం సమ్మేటివ్ పరీక్షలు జరుగుతుండడం చిల్డ్రన్స్ డే కార్యక్రమాల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది.

# న్యాయవాదులపై దాడులు అరికట్టాలి



న్యాయవాదులపై దాడులను అరికట్టాలని బార్ సోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య గురువారం కోదాడ కోర్టులో న్యాయవాది పి అనిల్ కుమార్ కారుపై పోలీసులు జరిపిన దాడిని ఖండిస్తూ విధులు బహిష్కరించారు న్యాయవాదులు తమ విధి నిర్వహణలో భాగంగా సరెండర్ చేస్తుంటే పోలీసులు చట్టాన్ని తమ చేతిలోకి తీసుకొని దాడులకు పాల్పడడం చట్ట విరుద్ధమని ఆయన అన్నారు

# చలి ముట్టడిలో తెలంగాణ

## రాష్ట్రంలో పెరిగిన చలి తీవ్రత
## వచ్చే 3, 4 రోజులు మరింత చలి
## 8.5 డిగ్రీలకు పడిపోయే అవకాశం
## సిర్పూర్(యూ)లో 10.2 డిగ్రీలు నమోదు



ఆదిలాబాద్, నవంబరు13 సందేశం టైమ్స్ : రాష్ట్రంలో ఎన్నడూ లేనట్టుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఒక్కసారిగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మరికొన్ని రోజులూ ఇదే పరిస్థితి ఉంటుందని, చలి మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రం తీవ్ర చలి ప్రభావిత (కోర్ కోల్డ్ వేవ్) జోన్‌లో ఉందని కేంద్ర వైద్యారోగ్య శాఖ ఆ?ధ్వర్యంలోని నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ క్లైమెట్ ఛేంజ్ అండ్ హ్యూమన్ హెల్త్ (ఎన్‌పీసీసీహెచ్‌హెచ్) గత ఏడాది ప్రకటించింది. ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల వరకు పడిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇక చలి వాతావరణంలో జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా శ్వాసకోశ సమస్యలు, జలుబు, దగ్గు, జ్వరాలతో ఆస్పత్రులకు వస్తున్న రోగుల సంఖ్య పెరుగుతోందని చెబుతున్నారు.

చలితీవ్రతతో వచ్చే ఆరోగ్య సమస్యలెన్నో

తీవ్రమైన చలి కారణంగా ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా హైపోథెర్మియా (శరీర ఉష్ణోగ్రత పడిపోవడం), చర్మం లోపలి కణజాలం గడ్డకట్టి గాయాలవడం (ఫ్రాస్ట్‌బైట్) వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. చల్లని వాతావరణం కారణంగా రోగ నిరోధక శక్తి మందగిస్తుంది. వైరస్‌లు సులభంగా వ్యాప్తి చెందుతాయి. న్యూమోనియా, ఇతర శ్వాసకోశ సమస్యలు తలెత్తుతాయి. ఆస్తమా, సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్) దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధుల లక్షణాలు తీవ్రతరం అవుతాయి. జ్వరం, దగ్గు, జలుబు, గొంతు నొప్పి, తుమ్ములు, తలనొప్పి, ముక్కు కారడం వంటి సమస్యలు వస్తాయి. ఇక చర్మ సమస్యల ( డ్రైస్కిన్, చర్మం పగిలిపోవడం, దురద) తీవ్రత పెరుగుతుంది. తీవ్రమైన చలికి లోనైతే రక్తనాళాలు కుంచించుకుపోవడం వల్ల రక్తపోటు, గుండె సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

%వీరికి మరింత అప్రమత్తత అవసరం

చలి తీవ్రత నేపథ్యంలో ముఖ్యంగా చిన్నారులు, పెద్ద వయసువారికి సమస్యలు ఎక్కువగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. దివ్యాంగులు, గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువుల నుంచి ఐదేళ్లలోపు వయసున్న చిన్నారులు, చలిలో ఆరుబయట పనిచ్చేస కార్మికులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. శరీరాన్ని వెచ్చగా ఉంచే దుస్తులు ధరించాలని, గోరు వెచ్చని నీళ్లు తాగాలని చెబుతున్నారు. చేతులకు గౌజులు, పాదాలకు సాక్స్ వేసుకోవాలని, వైరస్ వ్యాప్తి చెందకుండా చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. ఆస్తమా, ఇతర శ్వాసకోశ సమస్యలున్న వారు ఇన్‌హేలర్లను దగ్గర ఉంచుకోవాలని, బయటికి వెళితే మాస్క్ ధరించాలని స్పష్టం చేస్తున్నారు. చిన్నారులు, పెద్ద వయసువారు చలి సమయాల్లో బయటికి వెళ్లకపోవడం మంచిదని పేర్కొంటున్నారు.

# ఉగ్రవాది ఇంట్లో 3 గంటలు ఖళదాలు



హైదరాబాద్ సిటీ, నవంబరు13 సందేశం టైమ్స్: ఉగ్రవాద ఆరోపణలతో అరెస్టయిన డాక్టర్ సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్ నివాసంలో గుజరాత్ యాంటీ టెర్రరిస్టు స్క్వాడ్ (ఏటీ ఎస్)పోలీసులు సోదాలు నిర్వహించారు. రాజేంద్రనగర్‌లోని అతడి నివాసంలో 3 గంటలపాటు సోదాలు నిర్వహించి పలు పత్రాలు, రసాయనాలు, కంప్యూటర్ హార్డ్ డిస్కులను స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీలో జరిగిన కారు బాంబు పేలుడుకు రెండు రోజుల ముందు ఏటీఎస్ పోలీసులు ముగ్గురు ఉగ్రవాదులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వీరిలో మొహియుద్దీన్ కూడా ఉన్నాడు. మంగళవారం అర్ధరాత్రి హైదరాబాద్‌కు చేరుకున్న ఏటీఎస్ బృందం.. మొహియుద్దీన్ ఇంటికి రాత్రి 2 గంటలకు చేరుకుంది. ఇంట్లో 3 గంటలపాటు సోదాలు నిర్వహించింది.

నగరంలో కొనసాగుతున్న హై అలర్ట్

ఢిల్లీ కారు బాంబు పేలుడు నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో హై అలర్ట్ కొనసాగుతోంది. గత మూడు రోజులుగా నగరంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రముఖ దేవాలయాలు, ఎంజీబీఎస్, జేబీఎస్ ఇతర బస్టాండ్లు, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఆర్పీఎఫ్ పోలీసులు డాగ్‌స్క్వాడ్, బాంబు స్క్వాడ్‌లతో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. ఇతర రాష్ట్రాలు, దేశాలకు చెందిన వారిని గుర్తించి అన్ని రకాల ధ్రువపత్రాలు పరిశీలిస్తున్నారు.

# అటవీ శాఖ సిబ్బందిపై గిరిజనుల దాడి





చందంపేట, నవంబరు13 సందేశం టైమ్స్: నల్లగొండ జిల్లా చందంపేట మండలం గువ్వలగుట్టలో అటవీశాఖ సిబ్బందిపై గిరిజనులు దాడి చేశారు. కంబాలపల్లి ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ భాస్కర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గువ్వలగుట్టలోని అటవీ భూమిలో స్థానిక గిరిజనులు పంటలు సాగు చేసుకుంటున్నారనే సమాచారంతో అటవీ శాఖ సిబ్బంది అక్కడికి వెళ్లారు. సాగు చేసేందుకు ఆక్రమిస్తున్న భూమిని వెంటనే ఖాళీ చేయాలని సూచించారు. అయితే తమకు ఆ భూములపై పోడు హక్కులు ఉన్నాయని, కొన్నేళ్లుగా తాము సాగు చేసుకుంటున్నామని అయిదుగురు గిరిజనులు వాదనకు దిగారు. దీంతో భూ యాజమాన్య హక్కు పత్రాలను చూపించాలని అటవీశాఖ సిబ్బంది కోరారు. ఈ క్రమంలో ఆ ఐదుగురు గిరిజనులను జీపులో తీసుకొని వెళ్తుండగా.. గిరిజనులు కొంతమంది గ్రామస్థులతో కలిసి అటవీ శాఖ సిబ్బందిపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురు అటవీ శాఖ సిబ్బందికి గాయాలు కాగా దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. గాయపడిన వారిలో బీట్ ఆఫీసర్లు మహమ్మద్ ఖాజమెహిద్, కృష్ణ, విష్ణు, సుమన్, కిరణ్‌కుమార్, వాచర్లు శ్రీనివాసకుమార్, చంద్రయ్య ఉన్నారు. ఈ మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గుండె లయ రుగ్మతలకు క్యూ డాట్ చికిత్స!




నవంబరు13 సందేశం టైమ్స్: క్రమరహిత హృదయ స్పందనలతో బాధపడుతున్న ఓ మహిళకు అత్యాధునిక 'క్యూ డాట్' చికిత్స ద్వారా బంజారాహిల్స్ కేర్ ఆస్పత్రి వైద్యులు ఉపశమనం కల్పించారు. గుండె వేగంగా లేదా అసమానంగా కొట్టుకోవడం (ఆట్రియల్ ఫైబ్రిలేషన్ అబ్లేషన్)తో బాధపడుతున్న 57 ఏళ్ల మహిళకు క్యూ డాట్ సాంకేతికత ద్వారా శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేశామని కేర్ ఆస్పత్రి కార్డియాక్ ఎలక్ట్రోఫిజియాలజీ క్లినికల్ డైరెక్టర్ రామకృష్ణ ఎస్వీకే తెలిపారు. బుధవారం ఆస్పత్రిలో ఆయన మాట్లాడుతూ.. క్యూ డాట్ రాక దేశంలో గుండె దడ చికిత్సలో ఒక పెద్ద ముందడుగు అని చెప్పారు. ఈ అత్యాధునిక ఎలక్ట్రోఫిజియాలజీ పద్ధతిని ఉపయోగించిన ఆస్పత్రుల్లో ఒకటిగా కేర్ నిలిచిందన్నారు. దీర్ఘకాలిక అరిథ్మియాతో బాధపడుతున్న రోగులకు ఈ చికిత్స ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎం.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ప్రస్తుతం బాధితురాలు చికిత్స పొందుతోందని.. శస్త్రచికిత్స తర్వాత ఆమె గుండె లయ సాధారణ స్థాయికి వచ్చిందని వివరించారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో 4.3 కోట్ల గంజాయి పట్టివేత

## ఓ ప్రయాణికుడి అరెస్టు..
## మరో ఘటనలో 1.4 కోట్ల విలువైన ఎలక్ట్రానిక్ పరికరాల స్వాధీనం






శంషాబాద్ రూరల్, నవంబరు13 సందేశం టైమ్స్: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఓ ప్రయాణికుడి నుంచి 4.3 కిలోల గంజాయిని (డీఆర్ఐ) డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి సలీం అనే ప్రయాణికుడు ఇండిగో విమానంలో తెల్లవారుజామున శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నాడు. డీఆర్ఐ అధికారులు అతడి బ్యాగులు తనిఖీ చేయగా 4.3 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. దీంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. దీని విలువ దాదాపు రూ.4.3 కోట్లు ఉంటుందని.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటు ఎలక్ట్రానిక్ వస్తువులను అక్రమంగా రవాణా చేస్తున్న మరో ఇద్దరు నిందితులను కూడా కస్టమ్స్ అధికారులు అరెస్టు చేశారు. సూర్యప్రకాశ్‌రాజు, మహ్మద్ జహంగీర్ అనే ఇద్దరు ప్రయాణికులు మంగళవారం అర్ధరాత్రి అబుదాబి ఈవై 358 విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. వారి బ్యాగులు తనిఖీ చేయగా.. నిషేధిత 8 డీజేఐ డ్రోన్లు, 65 ఐఫోన్లు, 2 ల్యాప్‌టాపలు, 20 యాపిల్ వాచ్‌లు, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులున్నట్లు గుర్తించారు. వాటికి సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో సీజ్ చేశారు. వాటి విలువ రూ.1.4కోట్లు ఉంటుందని కస్టమ్స్ అధికారులు వెల్లడించారు.

%శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

శంషాబాద్ విమానాశ్రయంలో బాంబు పెట్టామంటూ బెదిరింపు మెయిల్ రాగా.. భద్రతా బలగాలు తనిఖీలు నిర్వహించి అంతా ఉత్తిదేనని తేల్చాయి. ఢిల్లీలో పేలుళ్ల నేపథ్యంలో ఇప్పటికే ఎయిర్‌పోర్టులో హైఅలెర్ట్ కొనసాగుతోంది.

# ఎవరూ పిల్లనివ్వడం లేదని.. రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య





ఆత్మకూరు, నవంబరు13సందేశం టైమ్స్: మూడు పదుల వయస్సు దాటినా పెళ్లి కాకపోవడంతో జీవితంపై విరక్తి చెందిన ఓ యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బూర సురేందర్, రమ దంపతులకు కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమార్తె వివాహం కాగా, పెద్ద కుమారుడు నరేశ్ (32)కు నాలుగేళ్ల నుంచి పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. అయితే, నరేశ్ హైదరాబాద్‌లోని అమీర్‌పేటలో ఓ బట్టల షాపులో పని చేస్తుండడంతో పిల్లను ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రాలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన నరేశ్ మధ్యాహ్నం ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలోని మాధవరెడ్డి ఫ్లై ఓవర్ సమీపంలో గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబసభ్యులు తెలిపారు.

(Sandesham Times) TG TEL/25/A0348“Title: Sandesham Times“Address: 3-82, Ananthagiri, Singavaram, Suryapet, Telangana – 508 206“Email:sandeshamtimes@gmail.com | Website: https://sandeshamtimes.com. Publisher & Printer: Amrutha Venkat Media Publication Private Limited,“3-82, Singaram, Ananthagiri Mandal, Suryapet District, Telangana – 508206“ Phone: 9052045435.“Printed at: Sunday Printing Press,“3-4297, Saraswathi Complex, SVN Colony, Guntur, Andhra Pradesh – 522 006